@netifocusnews @focustv
http://epaper.netifocusnews.com
www.netifocusnews.com
TS-18-0006625

# నేటి ఫోకస్ న్యూస్

అను నిత్యం...ప్రజా పక్షం...

తెలుగు డిజిటల్ దినపత్రిక

ఎడిటర్: యం.తరుణ్ | తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల కోసం మా ఈ నేటి ఫోకస్ న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రిక | హైదరాబాద్ | ఆదివారం 1, డిసెంబర్ 2024 | పేజీలు: 04

## ₹200 కోట్లతో

- రోడ్ల విస్తరణ.. ఇరిగేషన్ కెనాల్ బ్రిడ్జీల పునరుద్ధరణ
- చెరువుల మరమ్మతులు, పాఠశాలలకు భవనాల మంజూరు
- గ్రామపంచాయతీ కార్యాలయాలు.. గురుకులాలు వసతిగృహాల నిర్మాణాలు.. గ్రంథాలయాలు.. కమ్యూనిటీ హాల్స్..
- పార్టీలకు అతీతంగా అభివృద్ధి వైపు అడుగులు
- పనుల వేగవంతానికి నిత్యం శ్రమిస్తున్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి



# పాలకుర్తి ప్రగతి పట్టాలపై పరుగులు

## ఏడాది కాలంలోనే

### యశస్విని, ఝాన్సీరెడ్డి మార్క్..

## నిధుల వరదతో

### నియోజకవర్గం పులకరింపు..

నేటిఫోకస్ ప్రతినిధి, (పాలకుర్తి/తొర్రూర్)-నవంబర్30:

కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి యేడాది పూర్తి చేసుకున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో నడిపిస్తోంది. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలకు నిధుల వరద మళ్లించింది. ఆయా ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జీలు నియోజవర్గాలను మెరుగుపర్చేందుకు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సీఎం రేవంత్ రెడ్డితో మాట్లాడి పాలకుర్తి నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందు ఉంచాలని సీఎంకి విజ్ఞప్తి చేసి అత్యధికంగా నిధులు కేటాయించుకునే విధంగా యశస్విని రెడ్డి కృషి చేశారు. అయితే అన్ని నియోజకవర్గాలలో పాలకుర్తి నియజకవర్గానికి స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్కడకి వెళ్లినా, సభలలో పాలకుర్తి నియోజకవర్గాన్ని గుర్తుచేయడమే అందుకు నిదర్శనం.అందుకే పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, నియోజకవర్గం ఇన్‌చార్జీ ర%ఖ%్లసీరెడ్డి పారదర్శకంగా,పనులలో నాణ్యత లోపించకుండ ప్రత్యేక శ్రద్ధతీసుకుంటున్నారు. నియోజకవర్గ అభివద్ధికి రూ.200కోట్లు విడుదల కాగా ఏదో అవసరమో.. ఎంత అవసరమో.. నివేదికలు తయారుచేసి పనులను షురు చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరు పాలకుర్తి మిగతా 2లో..















## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 30:

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా సీనియర్ ఐఏఎస్ అధికారి బుర్రా వెంకటేశం నియమితులయ్యారు. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదముద్ర వేశారు. ప్రస్తుతం టీజీపీఎస్సీ చైర్మన్‌గా ఎం. మహేందర్ రెడ్డి కొనసాగుతున్నారు. ఆయన పదవీకాలం డిసెంబర్ 3న ముగియనుంది. దీంతో కొత్త చైర్మన్ నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ నెల 20 వరకు దరఖాస్తులు స్వీకరించింది. మొత్తం 45 అప్లికేషన్లు రాగా అందులో రిటైర్డ్ ఐఏఎస్‌లు, వివిధ వర్సిటీలకు చెందిన ప్రొఫసర్లు కూడా ఉన్నారు. మిగతా 2లో..





# రైతు రుణమాఫీ ఘనత మాదే..

## ఏడాదిలోనే 25 లక్షల కుటుంబాలకు మాఫీ

- రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా?
- బోనస్ పైసలు పడుతుంటే వాళ్ల గుండెలు అదురుతున్నాయ్
- రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నిద్రపట్టడం లేదు
- ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఎక్కడైనా ఉందా?
- మహబూబ్‌నగర్ రైతు పండుగ సభలో సిఎం రేవంత్ రెడ్డి

మహబూబ్‌నగర్, (నేటి ఫోకస్ న్యూస్)-నవంబర్ 30:

గత ప్రభుత్వం వడ్డీతో సహా రూ.లక్ష రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసింది. కానీ, మా ప్రభుత్వం ఏడాదిలోనే 25 లక్షల రైతు కుటుంబాలకు రూ.21వేల కోట్ల రుణమాఫీ చేసింది. దేశంలో మరే రాష్ట్రం ఇంత రుణమాఫీ చేయలేదని చెప్పడం గర్వంగా ఉంది," అని వివరించారు. "రైతులకు ఉచిత కరెంట్ ఇచ్చింది మిగతా 3లో..



## ఎంపీ హోదాలో వయనాడ్‌కు ప్రియాంక గాంధీ

- ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



వివరాలు 03లో..

## 5న కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారం!

- అజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర కొత్త సీఎంతో కూడిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది

2



నేటి ఫోకస్ న్యూస్







# రూ.200 కోట్లతో పాలకుర్తి

# ప్రగతి పట్టాలపై పరుగులు



(మొదటి పేజీ తరువాయి..)

దేవరుప్పుల కొడకండ్ల రాయపర్తి పెద్దవంగర మండలాలలోని ఆయా గ్రామాలకు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తూ ఆయా గ్రామాలలో సిసి రోడ్లు సైడ్ కాలువలు, ప్రభుత్వ పాఠశాలల భవనాల కొరకు, గ్రామ పంచాయతీల కార్యాలయల కొరకు నిధులు కేటాయించి అభివృద్ధి వైపు పాలకుర్తి నియోజకవర్గన్ని పరుగులు పెట్టిస్తున్నారు. నిధులతో ప్రహరీ గోడల నిర్మాణం, పాఠశాలలకు భనాలు, రోడ్ల విస్తరణ, గ్రామాలలో అంతర్గత రోడ్లు, ఆరోగ్య శాఖలో సబ్ సెంటర్ల ఏర్పాటు కోసం భవనాల నిర్మాణం, అంగన్వాడి కేంద్రాల భవనాల కోసం, తాగునీటి సమస్య పరిష్కారంతో పాటు ఇరిగేషన్ కెనాల్లపై బ్రిడ్జీలు, చెరువులు మరావత్తులు, చేపల పెంపకంపై ప్రత్యేక ప్రణాళికలు, అంగన్‌వాడీ కేంద్రాలకు స్వంత భవనాలకు నిదులు, గురుకులాలు, సాంఘిక వసతి గృహాల నిర్మాణాలకు నిధుల కేటాయించారు, వీటితో పాటు సీఎం సహాయ నిధి కింద నియోజక వర్గంలోని చాలా మందికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు వెంటనే వచ్చే విధంగా కృషి చేస్తూ సీఎంఆర్ఎఫ్ చెక్కులను ప్రజలకు అందజేశారు, షాదిముబారక్, కల్యాణలక్ష్మిలకు వెంటవెంటనే నిధులు మంజూరు చేస్తూ పాలకుర్తిని అభివృద్ధి పథంలో ఉరకలు పెట్టిస్తున్నారు, తాము చేపట్టిన అన్ని రకాల పనులను నాణ్యతతో చేసి పదికాలల పాటు మన్నికతో ఉండేలా చేసి సీఎం రేంత్‌రెడ్డి ఆశించిన విధంగా చేసి చుపేట్టలని రాష్ట్రంలోనే ప్రత్యేకతను చాటాలన్నదే తమ ధ్యేయం అన్నారు, పాలకుర్తి నియోజకవర్గంలో నడిపించి ఆదర్శనీయచ వర్గంగా తీర్చిదిద్దాలన్నదే వారి కోరిక అని ఎమ్మెల్యే యశస్విన్ రెడ్డి ఇంచార్జ్ హనుమండ్ల ఝాన్సీ రెడ్డి అన్నారు. అంతేకాకుండా పాలకుర్తి నియోజకవర్గంలోని నిరుద్యోగ యువతీ, యువకులకు సుమారు పదివేల మందికి ఉపాధి అవకాశాలు కల్పించేందుకు తొర్రూరు మండలంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం చేపట్టనున్నారు. హనుమండ్ల ర%ఝ%్సీ రాజేందర్రెడ్డి ఫ్యామిలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమండ్ల ర%ఝ%్సీరెడ్డి సహకారంతో 75ఎకరాల స్థలంలో స్కిల్ డెవలప్మెంట్ కోసం వారిసొంత భూమిని కేటాయించి ప్రజల మన్నలను పొందుతున్నారు. ఈ స్కిల్ డెవలప్మెంట్‌లో 14రకాల నైపుణ్యతలపై శిక్షణ ఇవ్వనున్నారు. తాము చేపట్టిన అన్ని రకాల పనులను నాణ్యతతో చేసి పదికలాల పాటు మన్నికతో ఉండేలా గా చేసి సీఎం రేవంత్ రెడ్డి ఆశించిన విధంగా చేసి చూపెట్టి రాష్ట్రంలోనే ప్రత్యేకతను చాటాలనదే తమ ధ్యేయమన్నారు పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి వారు చేసే పనులకు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నియోజకవర్గ ప్రజలు హర్షం తెలియజేస్తున్నారు.









## ఎంపీ హోదాలో వయనాడ్‌కు ప్రియాంకాగాంధీ

**తిరువనంతాపురం, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 30:**

ప్రియాంకా గాంధీ ఇటీవలే కేరళలోని వయనాడ్ స్థానానికి జరిగిన లోక్‌సభ ఉప ఎన్నికల్లో ఘన విజయం సాధించి పార్లమెంట్‌లోకి అడుగుపెట్టారు. రెండు రోజుల క్రితం ఎంపీగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. ఈ నేపథ్యంలో ఎంపీ హోదాలో ప్రియాంక తొలిసారి తన నియోజకవర్గం వయనాడ్‌కు వెళ్లారు. సోదరుడు రాహుల్ గాంధీతో కలిసి శనివారం ఉదయం కేరళ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఆమెకు అక్కడ ఘన స్వాగతం లభించింది. శనివారం వయనాడ్‌లో నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లో ప్రియాంక పాల్గొని ప్రసంగించనున్నారు. కాగా, ఇంతకాలం పార్టీ ప్రచారాలకే పరిమితమైన ప్రియాంక గాంధీ తొలిసారి ప్రత్యక్ష రాజీకాయాల్లోకి అడుగుపెట్టిన విషయం తెలిసిందే. తన సోదరుడు రాహుల్ రాజీనామాతో ఖాళీ అయిన కేరళలోని వయనాడ్ లోక్‌సభ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో పోటీ చేసి రికార్డు మెజార్టీతో గెలుపొందిన విషయం తెలిసిందే. గత శనివారం వెలువడిన ఫలితాల్లో ఆమె 4.8 లక్షల ఓట్ల ఆధిక్యంతో విజయం సాధించారు. 3.64 ఓట్లతో ఉన్న రాహుల్ పేరుతో ఉన అత్యధిక మెజార్టీ రికార్డును ఆమె తుడిచివేశారు. ఈ క్రమంలోనే గురువారం లోక్‌సభలో ఎంపీగా ప్రమాణం చేశారు. కేరళ సంప్రదాయ కసావు చీర కట్టుతో పార్లమెంట్‌లోకి అడుగుపెట్టిన ప్రయాంక.. ఎంపీగా ప్రమాణ స్వీకారం చేశారు. ముందుగా తమ చేతిలో ఉన్న రాజ్యాంగ ప్రతిని చూపించిన తర్వాతే ప్రమాణ స్వీకారం చేశారు.

## టీజీఎస్సీ చైర్మన్‌గా బుర్రా వెంకటేశం

(మొదటి పేజీ తరువాయి..)

వారిలో బుర్రా వెంకటేశంను ఎంపిక చేసిన ప్రభుత్వం.. నియామక ఆమోదం కోసం ఫైలును రాజ్‌భవన్‌కు పంపించింది. దీంతో శనివారం ఉదయం ఆ ఫైలుపై గవర్నర్ సంతకం చేశారు. దీంతో మరో నాలుగేండ్ల సర్వీస్ ఉన్నప్పటికీ.. ముందుగానే స్వచ్ఛంద పదవీ విరమణ చేయనున్నారు. డిసెంబర్ 2న టీజీపీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు తీసుకోనున్నారు. 2030 వరకు ఆ పదవిలో కొనసాగనున్నారు. కాగా, 1995 ఐఏఎస్ బ్యాచ్‌కు చెందిన బుర్రా వెంకటేశం ఆ ఏడాది యూపీఎస్సీ ఫలితాల్లో జాతీయ స్థాయిలో 15వ ర్యాంకు, ఉమ్మడి ఏపీలో మ్నెదటి ర్యాంకు సాధించాడు. వివిధ జిల్లాలో అడిషనల్ కలెక్టర్‌గా, కలెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పేద కుటుంబంలో పుట్టి.. తన ఏడవ ఏటనే తండ్రిని కోల్పోయారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి, ట్యూషన్లు చెబుతూ ఎంతో కష్టపడి సివిల్స్ సాధించారు. 2019లో 'సెల్ఫీ ఆఫ్ సక్సెస్' పేరుతో ఆయన ఇంగ్లిష్‌లో ఓ పుస్తకాన్ని రచించారు.

## 5న కొత్త సర్కార్ ప్రమాణ స్వీకారం!

**మహారాష్ట్ర, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 30:**

మహారాష్ట్రలో కొత్త ప్రభుత్వం డిసెంబర్ ఐదో తేదీన కొలువు దీరనున్నది. కొత్త ముఖ్యమంత్రి ఎవరన్న విషయం వెల్లడించకున్నా.. ముంబైలోని ఐకానిక్ అజాద్ మైదాన్‌లో మహారాష్ట్ర కొత్త సీఎంతో కూడిన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేయనున్నది. ఈ సంగతి బీజేపీ మహారాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాంకులే శనివారం ప్రకటించారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమిలో బీజేపీ 132, ఏక్ నాథ్ షిండే సారథ్యంలోని శివసేన 57, అజిత్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 41 సీట్లు గెలుచుకున్నాయి. మహా యుతి కూటమి 230 స్థానాలు గెలుచుకున్నది. బీజేపీ ప్రత్యర్థి కాంగ్రెస్ పార్టీ కేవలం 16 సీట్లకు పరిమితం కాగా, ఉద్ధవ్ ఠాక్రే సారథ్యంలోని శివసేన 20, శరద్ పవార్ ఆధ్వర్యంలోని ఎన్సీపీ 10 సీట్లకు పరిమితం అయ్యాయి. విపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి కేవలం 46 సీట్లకు మాత్రమే పరిమితం అయ్యాయి. తదుపరి కొత్త ప్రభుత్వం ఏర్పాటు విషయమై ఢిల్లీలో బీజేపీ కేంద్ర నాయకత్వంతోనూ, తర్వాత ముంబైలోనూ మహాయుతి మిత్రపక్షాల నేతలు చర్చించారు.

## మరో తెలుగు విద్యార్థి బలి

**ఖమ్మం, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 30:**

అమెరికాలో తుపాకీ తూటాకు మరో తెలుగు విద్యార్థి బలయ్యాడు. చికాగోలో దుండగులు జరిపిన కాల్పుల్లో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 26 ఏళ్ల సాయి తేజ అనే విద్యార్థి మరణించాడు. అతడు ఖమ్మం రూరల్ జిల్లా రామన్నపేట్‌కు చెందిన వాడిగా గుర్తించారు. సాయితేజ ఎంఎస్ చదవడానికి నాలుగు నెలల క్రితమే యూఎస్ వెళ్లినట్లు తెలిసింది. అయితే, కాల్పులకు గల కారణాలు మాత్రం తెలియరాలేదు. సాయి తేజ మరణంతో రామన్నపేట్‌లో విషాద ఛాయలు అలముకున్నాయి. కుమారుడు తిరిగిరాని లోకాలకు వెళ్లిపోయాడన్న వార్తతో అతడి తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. కుమారుడి మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

## ఫెంగల్ తుఫాను.. భారీ వర్షాలు

**న్యూఢిల్లీ, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 30:**

నైరుతి బంగాళాఖాతంలో కేంద్రీకృతమైవున్న వాయుగుండం శుక్రవారం తుఫానుగా మారింది. ఇది శనివారం సాయంత్రానికి పుదుచ్చేరి సమీపంలో కరైకల్ మహాబలిపురం మధ్య తీరం దాటే అవకాశం ఉందని చెన్నై ప్రాంతీయ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ తుఫాను ప్రభావంతో తమిళనాడు వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఫెంగల్ తుఫాను ప్రభావంతో రాజధాని చెన్నైలో కుండపోత వర్షం కురిసింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రధాన రహదారులు పూర్తిగా నీటమునిగాయి.

## బస్సులో యాసిడ్ దాడి

### – ముగ్గురు ప్రయాణికులకు గాయాలు

**అమరావతి, (నేటి ఫోకస్‌న్యూస్)–నవంబర్ 30:**

ఏపీలో మహిళలపై దాడులు కలవరానికి గురి చేస్తున్నాయి. విశాఖపట్నంలో ఓ అగంతకుడు బస్సుపై యాసిడ్‌తో దాడి చేశాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులకు గాయాలు కాగా వారిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. విశాఖ కంచెరపాలెం ఐటీఐ జంక్షన్ వద్ద నిలిచి ఉన్న ఆర్టీసీ బస్సుపై గుర్తు తెలియని వ్యక్తి బస్ ఎక్కి తన వెంట తెచ్చుకున్న యాసిడ్‌తో మహిళలపై దాడి చేసి పారిపోయాడు. ఈ ఘటనలో ముగ్గురు మహిళా ప్రయాణికులపై పడిందని విశాఖ పోలీస్ కమిషనర్ తెలిపారు. గాయపడ్డ మహిళలను ఊర్వశి జంక్షన్‌లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స అందజేస్తున్నామని పేర్కొన్నారు.

# రైతు రుణమాఫీ చేసిన చరిత్ర మాదే

(మొదటి పేజీ తరువాయి..)



కాంగ్రెస్ పార్టీనే. ఇది దేశంలో మా ప్రత్యేకత," అని గుర్తు చేశారు. "ప్రధాని మోదీ, కేసీఆర్ ఎవరైనా ఈ స్థాయిలో రైతులకు చేయగలరా?" అని సవాల్ విసిరారు. రైతుల కోసం తమ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశానికి ఆదర్శంగా ఉంటాయని రేవంత్ రెడ్డి అన్నారు. "రైతు పండుగ అంటే కేవలం ఓ కార్యక్రమం కాదు, ఇది ప్రజా ప్రభుత్వ సంకల్పాన్ని చూపిస్తుంది," సిఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి రైతులకు భారీ శుభవార్త చెప్పారు. రైతుల అకౌంట్లో మరోసారి డబ్బులు జమ చేశారు. రైతుల కోసం నిజంగా కృషి చేసింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని రేవంత్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్‌లో నిర్వహించిన రైతు పండుగ సభలో మాట్లాడిన రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ఇప్పటివరకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసిందని వెల్లడించారు. బోనస్ పైసలు పడుతుంటే బీఆర్ఎస్ వాళ్ల గుండెలు అదురుతున్నాయని పాలమూరు గడ్డ రైతుల వేదికగా అన్నారు. ప్రజాప్రభుత్వం 54వేల కోట్లు రైతుల కోసం ఖర్చు పెట్టిందని అన్నారు. రైతుపండగకు ఏర్పాట్లు చేసిన అధికారులకు అభినందనలు తెలియజేశారు. నవంబర్ 30కి దేశవ్యాప్తంగా ప్రాధాన్యత ఉందని చెప్పారు. 2023 నవంబర్ 30న రాష్ట్రంలో మార్పు కోరుకుంటూ దొరల గడీలను కూల్చడానికి ప్రజలు కాంగ్రెస్ కు ఓటు వేశారన్నారు. పాలమూరు బిడ్డగా రైతుల కష్టాలు ఎన్నో చూశానని, వలసలు పోతున్న బస్సులను చూసి ఆవేదన వ్యక్తం చేశానని చెప్పారు.వనపర్తిలో చదువుకుంటున్నప్పుడే ఏదో ఒకరోజు పాలమూరు బిడ్డకు అవకాశం వస్తుందని అనుకున్నట్టు చెప్పారు. బూర్గుల రామకృష్ణారావు తరవాత సరిగ్గా 70 సంవత్సరాల తరవాత మీ బిడ్డ కొండారెడ్డిపల్లి నుండి బయలుదేరి తెలంగాణ సీఎం అయ్యాడని అన్నారు. అనవసరమైన ఖర్చులు పెట్టడానికి ఈ అవకాశం రాలేదని అన్నారు. భట్టి విక్రమార్క సహా పార్టీలోని సీనియర్ నాయకులు పాలమూరు జిల్లా బిడ్డకు అవకాశం ఇవ్వాలని తనకు అవకాశం ఇచ్చారని అన్నారు. వాళ్లందిరికీ పాలమూరు బిడ్డలు రుణపడి ఉంటారని చెప్పారు. కేసీఆర్ కుటుంబ సభ్యులు ఏం చేశారో నా కంటే మీకే ఎక్కువ తెలుసు అని అన్నారు. కేసీఆర్ అప్పుడు వరి వేసుకుంటే ఉరే అని అన్నాడని విమర్శించారు. కానీ తాము వరి వేసుకుంటే రూ.500 బోనస్ ఇస్తున్నామని, ఆ పైసలు రైతుల ఖాతాల్లో పడుతుంటే బీఆర్ఎస్ నాయకుల గుండెలు అదురుతున్నాయని సీఎం సంచలన వ్యాఖ్యలు చేశారు. రైతులు సంతోషంగా ఉంటే బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదన్నారు. స్వతంత్ర భారతదేశంలో ఇంత పెద్ద ఎత్తున రుణమాఫీ చేసిన చరిత్ర ఉందా? అని ప్రశ్నించారు. రుణమాఫీపై చర్చకు కేసీఆర్, మోడీ సిద్ధమా? ఏడాదిలోనే 25 లక్షల రైతుల కుటుంబాలకు 21 వేల కోట్ల రుణమాఫీ చేసిన రాష్ట్రం ఉందా? రైతు రుణమాఫీ చేసిన చరిత్ర తమదేనని స్పష్టం చేశారు. కాళేశ్వరం కట్టిన అన్నదు, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల చేపట్టిన అన్నాడు.కేవలం సాగునీటి ప్రాజెక్టుల కోసం లక్షా ఎనభైమూడు వేల కోట్లు ఖర్చు పెట్టాడన్నారు. కాళేశ్వరానికే లక్షా రెండువేల కోట్లు ఖర్చు చేశారన్నారు. అన్ని కోట్లు ఖర్చు చేసిన ప్రాజెక్టులు కుప్పకూలిపోయి చుక్కనీరు లిఫ్ట్ చేయకపోయినా కాంగ్రెస్ హయాంలో కట్టిన మంజీర, కోయిలసాగర్, శ్రీరాంసాగర్, ఎల్లంపల్లిలాంటి ప్రాజెక్టుల ద్వారా నీళ్లు ఇచ్చి ఈ సంవత్సరం లేకపోయినా 1 కోటి 53 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించామని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత ఈ స్థాయిలో ఎవరూ పండించలేదని చెప్పారు. పాలమూరును అభివృద్ధి చేస్తుంటే కేసీఆర్ కుటుంబం అడ్డుపడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రాజెక్టులు కట్టాలన్నా, కంపెనీలు తీసుకురావాలన్నా వాళ్లు అడ్డుపడుతున్నారని ఆరోపించారు. లగచర్లలో చిచ్చు పెట్టింది వాళ్లే అని చెప్పారు. బీఆర్ఎస్ నాయకుల మాటలు నమ్మవద్దని లగచర్ల రైతులకు సూచించారు. నమ్మితే నష్టపోయేది మనమే అని చెప్పారు.

కుట్రలను కుతంత్రాలను తిప్పికొట్టాలని అన్నారు. అధికారుల మీద దాడులు చేయాల్సి వస్తే శ్రీశైలం, సాగర్ కట్టేవాళ్లా? అని ప్రశ్నించారు.విపక్షాల ఉచ్చులో పడొద్దని, కుటుంబాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కేసీఆర్, కేటీఆర్ పరిశ్రమలు అడ్డుకుని ఫాంహౌస్‌కు పోతారని, రైతు కష్టం నాకు తెలియదా? అని ఎమోషనల్ అయ్యారు. కొడంగల్‌లో పారిశ్రామిక పార్కులు నిర్మించి ఉద్యోగాలు తేవాలని అనుకున్నానని కానీ, లగచర్లలో గొడవ చేసి మంట పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ మాయమాటలు నమ్మి గిరిజనులు జైళ్లకు పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు మన జిల్లాలకు ఇంతమంది మంత్రులు ఎప్పుడైనా వచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ ను ఎప్పుడైనా అన్నా అని పిలిచారా.. ఆయన ఎక్కడ ఉన్నాడో ఎవ్వరికీ తెలియదని అన్నారు. లగచర్ల రైతులకు కావాలంటే ఎకరానికి రూ.20లక్షలు కూడా ఇస్తామని కంపెనీలు వస్తే ఉపాధి వస్తుందని చెప్పారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు అల్లుడని, మన ఆడబిడ్డనే ఆయన పెళ్లి చేసుకున్నారని అన్నారు. మహబూబ్ నగర్ కు ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని మంత్రివర్గాన్ని సభా వేదికగా కోరారు. మహబూబ్ నగర్ వలస జీవితాలు బాగుపడాలంటే, ఏడాదికి రూ. 20 వేల కోట్లు ఇవ్వాలని కోరారు. 70 ఏండ్లు తమకు అన్యాయం జరిగిందని చెప్పారు. "నవంబర్ 29కి ఎంతో ప్రత్యేకత ఉంది," అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. "ఏడాది క్రితం ప్రజలు నిరంకుశ ప్రభుత్వాన్ని గద్దె దించి ప్రజా ప్రభుత్వాన్ని తెచ్చారు. పాలమూరు జిల్లాలో కృష్ణమ్మ నది పారుతున్నా, ఇక్కడి ప్రజల కష్టాలు మాత్రం తీరలేదు. ఉపాధి కోసం ఎన్నో కుటుంబాలు ముంబై, హైదరాబాద్‌లకు వలస వెళ్ళాయి. బూర్గుల రామకృష్ణారావు తర్వాత ఇన్నాళ్లకు పాలమూరు బిడ్డ ముఖ్యమంత్రి అయ్యాడు," అని అన్నారు. గత ప్రభుత్వాలు రైతుల రుణమాఫీని పూర్తిగా అమలు చేశాయా? అన్న ప్రశ్నను రేవంత్ రెడ్డి లేవనెత్తారు. "వరిని వేస్తే ఉరి వేసుకున్నట్లే" అని గత ముఖ్యమంత్రి చెప్పారని గుర్తు చేస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం మాత్రం వరి రైతులకు రూ.500 బోనస్ ఇచ్చి పండుగ తెచ్చిందని చెప్పారు. "గత ప్రభుత్వం రూ.1.02 లక్షల కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టినా, అది మూడు సంవత్సరాలు కూడా నిలవలేదు. కానీ, ఈ ఏడాది రాష్ట్రంలో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల వరి పండించాం," అని అన్నారు.



## రైతు పండగకు బయలుదేరిన ఐఎన్‌టియుసి నాయకులు

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్/నవంబర్ 30:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రైతు పండగ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో రైతు పండుగ కార్యక్రమానికి శనివారం సీఎం రేవంత్ రెడ్డి రానున్న సందర్భంగా అచ్చంపేట నుండి ఐఎన్‌టియుసి నాయకులు పెద్ద ఎత్తున బయలుదేరారు. కార్యక్రమంలో అచ్చంపేట పురపాలక చైర్మన్ గార్లపాటి శ్రీనివాసులు, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కటకం రఘురాం, వార్డు కౌన్సిలర్ శ్రీనివాసులు, యాదయ్య, ఐఎన్‌టిసి తాలూకా అధ్యక్షులు మహబూబ్ అలీ, మద్దిమడుగు మాజీ అధ్యక్షులు డాక్టర్ విష్ణుమూర్తి, పాలమూరు మండలం ఐ ఎన్ టి సి అధ్యక్షుడు చందు నాయక్,అచ్చంపేట మండల ఉపాధ్యక్షులు మౌలానా, నాయకులు డాక్టర్ అలీ, బయలుదేరారు. రైతు సంక్షేమం కొరకు ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి ఏ ప్రభుత్వం ఇవ్వలేనటువంటి సంక్షేమ పథకాలు తెచ్చుకుంటూ శనివారం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయడం జరుగుతుందన్నారు. అదేవిధంగా వడ్ల కొనుగోలు ప్రత్యేక ఏర్పాటు చేసి బోనస్గా 500 ఇచ్చుకుంటూ రైతులకు అండగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి మీ రైతు పండుగకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు అచ్చంపేట నుండి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు.

## పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనకు, ప్రారంభోత్సవలకు అచ్చంపేట నియోజకవర్గానికి మంత్రి సీతక్క పర్యటన

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)-ఆర్.భరత్/నవంబర్ 30:**

అచ్చంపేట నియోజకవర్గంలో డిసెంబర్ 1 2024 ఆదివారం రోజున ఉదయం 10గంటలకు దోమల పెంట మల్లెల తీర్థం అప్పా పూర్ మరియు అచ్చంపేట ఒప్పందల మండలాల లోపల అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు సీతక్క( అనసూయ) పర్యటించి అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొననున్నారు.

## పంచాయతీ ఎన్నికలపై ప్రభుత్వం కసరత్తు

- **బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు అన్యాయం చేస్తున్న ఎన్నికల కమిషన్: ఇరుగు జానేష్**

**నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:**



తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో కసరత్తు చేస్తున్నట్టు తెలుస్తుంది.ఈ రాష్ట్రంలోని ఎస్సీ బీసీ ఎస్టీ మైనార్టీ కులాల వరకు చాలా బాధాకరమైన విషయం ఈ ప్రభుత్వం కొన్ని నిబంధనలు ఏర్పాటు చేస్తున్నది. ఆ నిబంధనలో సరే నీ కావని తెలంగాణ రాష్ట్ర ప్రజలు బాధాకరంగా భావిస్తున్నారు ఎందుకంటే ఎన్నికలకు సంతానానికి ముడిపెట్టి దళితులను ఈ ఎన్నికలకు పోటీ చేయకుండా దూరంగా పెడుతుందని అలాంటివి షరతులు లేకుండా భారత రాజ్యాంగ ప్రకారం సంతానం అనేది చూడకుండా ప్రతి ఒక్కళ్ళు హరులేనని ప్రకటించాలి కానీ ఇలాంటి ప్రకటన వల్ల బడుగు బలహీన వరకు ప్రజలకు ఎన్నికల్లో దూరం చేస్తున్నారని ముగ్గురు పిల్లలు ఉంటే పోటీ చేయకూడదని ప్రకటిస్తున్నప్పుడు అవి సరికావని అందరకు న్యాయపరంగా పోటీ చేయాలని ఈ ప్రభుత్వాన్ని ఎన్నికల కమిషనర్ ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల మాజీ అధ్యక్షుడు ఇరుగుజానేసు డిమాండ్ చేస్తున్నారు.



## విభజన చట్టం హామీల అమలులో కేంద్రం విఫలం

- **కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చర్యలు శూన్యం : ఎమ్మెల్యే దాస్యం వినయ్‌భాస్కర్**

**వరంగల్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 30:**

విభజన చట్టం హామీల అమలులో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ బదులు కేంద్రం వ్యాగన్ ఫ్యాక్టరీకి అనుమతించిందని విమర్శించారు. వ్యాగన్ ఫ్యాక్టరీ తమవల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు ప్రగల్భాలు పలుకుతున్నారని మండిపడ్డారు. కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదన్నారు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో హస్తం పార్టీ పాత్ర శూన్యమని చెప్పారు. వరంగల్ ఖాజీపేటలో బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 'విభజన చట్టంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకు కేంద్రం పలు హామీలు ఇచ్చింది. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీకి కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. బయ్యారంలో ఉక్కు పరిశ్రమ, ములుగులో గిరిజన యూనివర్సిటీకి హామీలు ఇచ్చింది. అయితే వాటి అమలులో కేంద్రంలోని బీజేపీ సర్కార్ పూర్తిగా విఫలమైంది. కోచ్ ఫ్యాక్టరీకి బదులు వ్యాగన్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నది. కోచ్ ఫ్యాక్టరీ అవసరం లేదని పార్లమెంటులోనే కేంద్రం వెల్లడించింది. మహారాష్ట్రలో ఎన్నికలు ఉండటంతో లాతూరుకు కోచ్ ఫ్యాక్టరీని ఇచ్చారు. దగ్గరలో ఉన్న విజయవాడ, గుంటూరుకు రైల్వే డివిజన్ ఇచ్చారు. కాజీపేటను రైల్వే డివిజన్ చేయాలని అడిగితే మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ జంక్షన్ పరిధిలో రైల్వేకు అత్యధిక ఆదాయం వస్తున్నది. ఇందిరాగాంధీ హయాంలోనే కాజీపేట రైల్వే డివిజన్ అంగీకరించారు. ఇక్కడ వ్యాగన్ ఫ్యాక్టరీకి కేసీఆర్ 160 ఎకరాలు కేటాయించారు. కాజెపేటలో కోచ్ ఫ్యాక్టరీ కోసం పోరాటం కొనసాగిస్తాం. విభజన చట్టంలోనే కేసీఆర్ కోచ్ ఫ్యాక్టరీ హామీ పెట్టించారు. కాగా, వ్యాగన్ ఫ్యాక్టరీ తమ వల్లే వచ్చిందని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. అయితే కోచ్ ఫ్యాక్టరీ కోసం ఆ పార్టీ ఏనాడూ డిమాండ్ చేయలేదు. వ్యాగన్ ఫ్యాక్టరీ ఏర్పాటులో కాంగ్రెస్ పాత్ర ఏమీలేదు. నగరంలోని బోడగుట్టలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలి. దీనికి అయ్యే రూ.10 కోట్ల ఖర్చులో రాష్ట్రం నుంచి రూ.5 కోట్లు ఇస్తామని గత ప్రభుత్వం తెలిపింది. కాజీపేటలో రూ.50 కోట్లతో రైల్వే ఓబర్ బ్రిడ్జి నిర్మాణం ప్రారంభించాం. స్థానికులకు 60 శాతం ఉద్యోగాల కోసం పోరాడుతాం. చిరు వ్యాపారులకు రైల్వే స్థలంలో స్టాల్స్ నిర్మించాలి. దత్తాత్రేయ కేంద్రమంత్రిగా ఉన్నప్పుడు ఇచ్చిన హామీ నెరవేర్చలేదని విమర్శించారు.



## శ్రీ గడి మైసమ్మ రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠా

**- మూడు రోజులపాటు ఘనంగా వేడుకలు**

**ఫోకస్ న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ నవంబర్ 30:**

వచ్చే నెల రెండవ తేదీ నుండి మూడు రోజుల పాటు జరిగే న్యూ బోయిన్ పల్లి చిన్నతోకట్టలోని శ్రీ గడి మైసమ్మ, రేణుక ఎల్లమ్మ అమ్మవార్ల విగ్రహ పునః ప్రతిష్ఠా కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ తెలిపారు. పూజ కార్యక్రమాలు విగ్రహ ప్రతిష్ఠా ఏర్పాట్లును ఆలయ కమిటీ నిర్వాహకులతో కలిసి జంపన్న పరిశీలించారు. వీధిదీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. చెట్లకొమ్మలు తొలగించాలని ధాఫెదర్ విజయ్ కి సూచించారు. మూడురోజులపాటు గణపతి పూజ, పుణ్యాహవాచనము, రక్షాబంధనం, రుత్విక్ వరుణము యాగశాల ప్రవేశము, ఇతర పూజలతో పాటు స్థాపిత దేవత హవనములు బుధవారం యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ, ప్రాణ ప్రతిష్ఠా, పూర్ణ హుతి తీర్థ ప్రసాదం, అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహిస్తారని ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండల్ యాదవ్, ముకేశ్ యాదవ్, అరుణ్ యాదవ్, ఎన్. అశోక్ ముదిరాజ్, జై కుమార్ పాల్గొన్నారు.



## అవయవదానంపై అవగాహన

**పెద్ద వంగర, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి సైదులు)-నవంబర్ 30:**

మండల పరిధిలోని జడ్.పి.హెచ్.ఎస్ వడ్డెకొత్తపెల్లి పాఠశాలలో శనివారం జాతీయ అవయవ దాన దినం (నవంబర్ 30 క్యాలెండర్ ఈవెంట్)సందర్భంగా లైన్స్ క్లబ్ అఫ్ తొర్రూర్ టీచర్స్ ఆధ్వర్యంలో ప్రధాన కార్యదర్శి వెలిదె సురేష్ కుమార్ అధ్యక్షతన విద్యార్థులకు అవయవ దానం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు బ్రెయిన్ డెడ్ అయిన, లేదా మరణించిన ఒక్కరి నుండి సకాలంలో అవయవ దానం వల్ల పలువురికి పునర్జన్మ ప్రసాదించవచ్చని, మరణించినా ఆ వ్యక్తి అవయవాలు మరొకరి శరీరంలో జీవించి ఉంటాయని, అవయవ దానంపై అపోహలు ఉండరాదని, అవగాహన ద్వారా మాత్రమే అవయవ దానం చేయుటకు ముందుకు వస్తారని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పెద్ద వంగర పోలీస్ సిబ్బంది వెంకటయ్య, సుధాకర్,విజయ్, అనిత పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు బి.సురేంద్ర కుమార్, ఎం పద్మ, కె రమేష్, కె రవి, పి శ్రీధర్, కే దయాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు తెలుసుకునేందుకు గురుకుల బాట

- **గురుకుల బాటతో కాంగ్రెస్‌లో వణుకు**
- **నాణ్యమైన భోజనం అందకపోవడంతో రోడ్లపైకి విద్యార్థులు : ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్**

**హైదరాబాద్, (నేటి ఫోకస్‌న్యూస్)-నవంబర్ 30:**



గురుకుల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకునేందుకే గురుకుల బాట కార్యక్రమం చేపట్టామని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. బీఆర్ఎస్ గురుకుల బాట కార్యక్రమంతో కాంగ్రెస్‌కు వణుకు మొదలైందని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో దాదాపు ఏడాదిగా విద్యాశాఖకు మంత్రి లేరని, సంక్షేమ శాఖకు మంత్రి లేదరని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో గురుకులాలు ప్రమాదపుటంచులో ఉన్నాయన్నారు. నాణ్యమైన భోజనం కోసం విద్యార్థులు రోడ్లపైకి వస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్, గెల్లు శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. కొండా సురేఖను తెలంగాణ ప్రజలు గతంలోనే తిరస్కరించారని చెప్పారు. మహిళలపై చేసిన ఆరోపణలకు కేసు పెట్టాలని కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. ఆమెకు మంత్రి పదవిలో ఉండే అర్హత లేదన్నారు. గతంలో ఐపీఎస్ అధికారిగా ఉన్న తనకు కేంద్ర ప్రభుత్వం అవార్డు ఇచ్చిందన్నారు. ఏడేండ్ల సర్వీస్ వదిలేసి విద్యార్థుల కోసం రాజకీయాల్లో వచ్చానని చెప్పారు. తాను విద్యార్థులకు కలుషిత ఆహారం పెడుతున్నానని సురేఖ చెప్పారని, ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ చేశారు. తనపై ఆరోపణలకు ఆధారాలు ఉంటే సీబీఐ విచారణకు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విధ్వంసం చేస్తున్నదని మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ విమర్శించారు. ఇది రేవంత్ సర్కార్ ఉద్దేశపూర్వకంగా చేస్తున్న కుట్ర అన్నారు. సీఎం రేవంత్ నయా దేశ్‌ముఖ్ అని దుయ్యబట్టారు. గురుకులాలు, కేజీబీవీలు, ప్రభుత్వ స్కూళ్లు, హాస్టళ్లలో చదివేవాళ్లంతా పేద బడుగు, బలహీన వర్గాల పిల్లలని తెలిపారు. రేవంత్ రక్తంలో అణువణువునా ఆధిపత్య భావజాలం ఉందన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు విద్య దక్కకుండా కుట్రలు చేస్తున్నారు. అందుకే విద్యా శాఖ, సంక్షేమ శాఖలను తన దగ్గర పెట్టుకున్నారని విమర్శించారు. రేవంత్ సర్కార్ నిర్లక్ష్యంతో 11 నెలల్లోనే 860 మంది విద్యార్థులు దవాఖానల పాలయ్యారు. 48 మంది విద్యార్థులు చనిపోగా, 23 మంది స్టూడెంట్స్ ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు. కార్పొరేట్ సంస్థలతో రేవంత్‌రెడ్డి కుమ్మక్కయ్యారని రోపించారు. సీఎం సొంత జిల్లాలోని స్కూల్‌లో మూడుసార్లు ఫుడ్ పాయిజన్ జరిగితే ఇప్పటివరకు సమీక్ష చేయలేదన్నారు. అధికార మదంతో రేవంత్‌రెడ్డి వ్యవహరిస్తున్నారు. గురుకులాలు బాగుంటే తాము ప్రశ్నించే అవసరం ఏముందన్నారు. కేటీఆర్ కుట్ర చేస్తున్నారని మంత్రులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. దీక్షా దివస్ స్ఫూర్తిగా గురుకులాల బాట నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ మీద కోపంతో గురుకులాలను ధ్వంసం చేయొద్దు. బడుగు, బలహీన వర్గాల పిల్లల భవిష్యత్తును నాశనం చేయొద్దన్నారు. తాము పనిలో పోటీపడేవాళ్లమని, పైరవీల కోసం కాదన్నారు. అప్పుడు గురుకులాల్లో సీట్లు దొరకలేదని, ఇప్పుడు 40 శాతం సీట్లు ఖాళీగా ఉన్నాయన్నారు. మంత్రి కొండా సురేఖ ఆరోపణలు దుర్మార్గంగా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ బృందాలు విద్యాసంస్థల్లో అధ్యయనం చేస్తాయి. 33 జిల్లాల్లోని అన్ని విద్యాలయాల్లో అధ్యం చేస్తామన్నారు. వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కాపాడుకునేందుకు పోరాడుతామని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ బృందాలకు ప్రజలు సహకరించాలని కోరారు.





## మాలల సింహ గర్జన సభకు భారీగా తరలింపు

**నేటి ఫోకస్ న్యూస్,బోనకల్లు మాగి ముఖేష్:**

హైదరాబాద్ జింఖానా (పెరేడ్ గ్రౌండ్) డిసెంబర్ 1న జరగనున్న మాలల సింహగర్జనకు బోనకల్ మండలం నుండి 8 బస్సుల్లో మాలలు తరలి వెళ్తున్నట్టు మాల మహానాడు బోనకల్ మండల అధ్యక్షుడు మర్సకట్ల సంజీవరావు, జనరల్ సెక్రెటరీ కటికల శ్యామ్, సహాయ కార్యదర్శి కొట్టే సునీల్ కుమార్ , కోశాధికారి గత్తం పున్నారావు గౌరవ సలహాదారుడు డిప్యూటీ ఇంజనీర్ వేమ స్వామి దాస్ , మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లయ్య, గవర్నమెంట్ లెక్చరర్ , ప్రకాష్ బోనకల్ హాలో మాల చలో హైదరాబాద్ మాలల సింహగర్జన గోడ పత్రికలను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింహ గర్జన సభకు తరలి వెళ్ళినందుకు ఇప్పటికే ఆర్టీసీ బస్సులను బుక్ చేయడం జరిగిందన్నారు. మాలలు ఏ కులానికి వ్యతిరేకం కాదని, మాలల హక్కుల సాధించేందుకు, మాలల సింహగర్జన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాష్ట్రంలో మాలల జనాభా అధికంగా ఉన్నా కొన్ని వర్గాలు వారు తక్కువగా ఉన్నట్లు చూపించడాన్ని వారు తప్పు పట్టారు. డిసెంబరు 1 సింహగర్జన వచ్చే ప్రతి వాహనానికి బ్యానర్లు , ఆహారము, మంచినీళ్లు ,ఏర్పాటు చేసుకోవాలని వారు కోరారు.

## అయ్యప్ప ఆలయంలో కార్తీక మాసం లక్షదీపారాదన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి సీతక్క

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి ఆర్.భరత్)-నవంబర్ 30:**

అచ్చంపేట పట్టణంలో అయ్యప్ప దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా లక్షదీపారాదన కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి మంత్రివర్యులు సీతక్క ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ కార్తీక మాసం అనగా పవిత్రమైన మాసముగా భావించే హిందూ ప్రజలందరికీ కార్తీక మాసం శుభాకాంక్షలు తెలియజేస్తూ ప్రతి ఒక్క వ్యక్తి కార్తీక మాసంలో పాటించే నియమాలతో వారి యొక్క మనసు శాంతియుతంగా ఉంటుందని మనసులో ఉన్న కల్మషం చెడును తొలగించి సుఖ సంతోషాలతో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అచ్చంపేట మున్సిపాల్ చైర్మన్ శ్రీనివాసులు మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేద్దాం

**– డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రామనాథం**

**వనపర్తి ప్రతినిధి, నేటి ఫోకస్ న్యూస్:**

డిసెంబర్ 22న నిర్వహించనున్న వనపర్తి డిగ్రీ కళాశాల స్వర్ణోత్సవాలను విజయవంతం చేద్దామని కళాశాల ప్రిన్సిపాల్ రామ నాథం అన్నారు. శనివారం ప్రిన్సిపల్ రామనాదం అధ్యక్షతన సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గతంలో వేసిన సావనీర్ కమిటీ, కల్చరల్ కమిటీ లతోపాటు కోఆర్డినేషన్ కమిటీ,ఫైనాన్స్ కమిటీ, మహిళా కమిటీ, ఆహ్వాన కమిటీలతో పాటు మొత్తం 8 కమిటీలు ఏర్పాటయ్యాయి. ఈ అన్ని కమిటీలు స్వర్ణోత్సవాలను విజయవంతం చేసేందుకు కలిసికట్టుగా పనిచేస్తాయని వనపర్తి డిగ్రీ కళాశాల అల్యూమిని అసోసియేషన్ అధ్యక్షులు ఆర్యభవన్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 1974లో ఆర్.ఎల్.డి కళాశాలగా ప్రారంభమైన నాటినుండి నేటి వరకు కళాశాలలో చదివిన అందరూ విద్యార్థులు తప్పనిసరిగా హాజరై స్వర్ణోత్సవాలను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



## మహిళా ప్రయాణికులు చీకటి సమయంలో ప్రయాణం సురక్షితం కాదు

**ఫోకస్ న్యూస్ ప్రతినిధి, (స్టేట్ కోఆర్డినేటర్ బామిని రఘుపతి )–నవంబర్ 30:**

వికారాబాద్ జిల్లా మోమిన్ పేట పట్టణంలో మహిళా ప్రయాణికులు చీకటి సమయంలో ప్రయాణించేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మోమిన్ పేట పోలీసు సిబ్బంది సూచనలు తెలుపునైనది. ఆర్ టిసి బస్ స్టాండ్ లో మోమిన్ పేట పోలీస్ స్టేషన్ అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పుండరీకము మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు ఆటోలో ఒంటరిగా ప్రయాణించవద్దు. తెలువని ఆటోలో ఎక్కకూ దదు. ఆడవారు పొలాలకు వెళ్లే సమయంలో కూలికి వెళ్లే సమయంలో బంగారు నగలు ధరించవద్దు. మహిళలు ఒంటరిగా విలువైన వస్తువులు వేసుకొని వాకింగ్ అని వెళ్లరాదు. నేటి ప్రస్తుతం సమాజంలో పెరిగిపోతున్న సైబర్ నేరాల పట్ల, ఆర్థిక నేరాలపట్ల అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరాల లో డబ్బులు కోల్పోయినచో ఎక్కడ ఉన్నా కూడా వెంటనే టోల్ ఫ్రీ నంబర్ (1930 ) కు ఫోన్ చేసి పూర్తి వివరా లు తెలపాలని సూచించినారు. ఆడవాళ్ళ ఫోటోలతో పోలీసు అధికారుల ఫోటోలతో వీడియో కాల్స్ వచ్చినచో వాటిని మాట్లాడవద్దు అని సూచించినారు. అపరిచిత వ్యక్తులకు ఆడవారు తమ వ్యక్తిగత ఫోన్ నెంబర్లు ఇవ్వవద్దని సూచించారు, బస్సులో ప్రయాణించే సమయంలో బంగారు ఆభరణాల పట్ల కూడా అప్రమత్తంగా ఉండాలని, ఆన్ లైను లోన్ ఇస్తామని, మీకు బహుమతులు వచ్చాయని వచ్చే ఫోన్ కాల్స్ వల్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు, స్మార్ట్ ఫోన్ల నుండి పిల్లలను దూరంగా ఉంచాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో మోమిన్‌పేట పోలీసు హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య, కానిస్టేబుల్స్ మహేందర్, హోంగార్డు నరేష్, శ్రీనివాస్ రెడ్డిలు పాల్గొన్నారు.



## సోషల్ వెల్ఫేర్ పాఠశాల వసతి గృహాన్ని అకస్మికతకంగా తనిఖీ చేసిన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు–నవంబర్ 30:**

పాలకుర్తి మండలంలోని హాస్టల్లోన్ని తరగతి గదుల నిర్వహణ, త్రాగునీటి సౌకర్యం, విద్యార్థులకు అందుతున్న భోజన నాణ్యత గురించి సిబ్బందినీ అడిగి తెలుసుకొన్ని , పాఠశాలలోని సదుపాయాల, చెత్త, మరుగుదొడ్ల, నిర్వహణ, సిజనల్ జ్వరాలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై గురించి, ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్ని, విద్యార్థులతో ఆత్మీయంగా మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నా.. పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు. ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని, విద్యార్థులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నానని, విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదన్నారు.

## గత రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 30:**

పట్టణ%శీ% కేంద్రంలోని గత ఆగస్టు నెలలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుర్ర శ్రీకాంత్ కుటుంబానికి తొర్రూర్ మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు వారి కుటుంబానికి 30 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. వారి కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మొబైల్ షాప్ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.





# నేటి బాలలే రేపటి పౌరులు

- విద్యార్థుల నైపుణ్యత తల్లిదండ్రుల ఉపాధ్యాయుల బాధ్యత
- వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు–నవంబర్ 30:**

హన్మకొండ ప్రశాంత్ నగర్ లోని తేజస్వి పాఠశాలలో పాఠశాల విద్యా శాఖ హన్మకొండ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లాస్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 ముగింపు కార్యక్రమానికి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ కలలు కనాలి వాటిని నిజం చేసుకునేందుకు కార్యాచరణ రూపొందించుకోవాలని అన్నారు. మనం చేసే ఇన్నోవేషన్‌లు సమాజానికి ఉపయోగపడే విధంగా ఉండాలని తెలిపారు. ఏ ఇన్నోవేషన్ అయిన భూమికి, పర్యావరణానికి హాని కలిగించకుండా ఉండాలని అన్నారు. ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో గాలి నాణ్యత అత్యల్పస్థాయికి పడిపోయిందని, భవిష్యత్ లో గాలిని కూడా కొనుక్కోవాల్సి వస్తుందేమో అన్న భయం కలుగుతుందని తెలిపారు. ప్లాస్టిక్ వినియోగన్ని తగ్గించి పర్యావరణానికి మేలు చేసే ఆవిష్కరణలు తీసుకురావాలని కోరారు. కేవలం నాలుగు గోడల మధ్య కూర్చొని చదవడమే కాదు, బయట సమాజం పట్ల కూడా అవగాహన పెంచుకోవాలని సూచించారు. అనంతరం వైజ్ఞానిక ప్రదర్శనలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ వెంకట్ రెడ్డి, డీఈవో వాసంతి, ఇతర విద్యా శాఖ అధికారులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.





# రహదారి భద్రత మనందరి బాధ్యత

- మెగా ర్యాలీ నిర్వహించిన శ్రీ నలంద హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులు

**తొర్రూర్(నేటి ఫోకస్ న్యూస్)నవంబర్ 30:**

ప్రతినెల నిర్వహించే స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం లో భాగంగా పట్టణ కేంద్రంలోని శ్రీ నలందా విద్యార్థులు శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్ నుండి విశ్రాంతి భవనం వరకు రహదారి భద్రత మనందరి బాధ్యత సేవ్ ఇండియా అంటూ పట్టణ పురవీధుల గుండా వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారిపై మెగా ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ట్రాఫిక్ ఎస్ఐ రాంజీ నాయక్, ఏ ఎస్సై తారాచంద్, హైమా పాల్గొని రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనల గురించి విద్యార్థులతో కలిసి పట్టణ ప్రజలకు, పనుల నిమిత్తం పట్టణానికి వచ్చిన ఆయా గ్రామాల ప్రజలకు వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా శ్రీ నలంద హై స్కూల్ ప్రిన్సిపల్ పాలడుగు రవీందర్ మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించడం, ఫోర్ వీలర్ వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం అనేది ప్రతి ఒక్కరు నియమంగా పాటించాలన్నారు. అంతేకాకుండా విద్యార్థిని విద్యార్థులు అఖిల, హరిణి, అశ్రీతకి, విగ్నేష్ బైక్ నడుపుతున్నప్పుడు హెల్మెట్ ధరించడం, రైడర్ భద్రతకు ఉద్దేశించబడిందని, అదేవిధంగా డ్రైవింగ్ చేస్తున్నప్పుడు సీట్ బెల్ట్ ధరించడం, పరిమిత వేగంతో డ్రైవింగ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని పాదచారులకు దారి ఇవ్వకపోవడం అత్యంత హాని కలిగించే అవకా శం ఉన్నందున ట్రాఫిక్ సిగ్నల్ సంకేతాలను అనుసరించడం వంటి నియమాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు కారులో సీట్ బెల్ట్ ధరించని వారికి, హెల్మెట్ లేకుండా నడిపే వాహనదారులకు పుష్పగుచ్చాలు అందజేసి ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లెం పాటి శ్రీవిద్య, డీజియం చేతన్, ఏజియం పద్మాకర్, జెడ్ ఏసి శివ కోటేశ్వరరావు, అకాడమిక్ డీన్ యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, ప్రైమరీ ఇన్చార్జ్ పుష్ప, ప్రీ ప్రైమరీ రీఛార్జ్ శ్వేతా రెడ్డి, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రామ్ ఇంచార్జ్ కె స్వాతి, పీఈటి నవీన్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలి

**మండల కమిటీ ఆధ్వర్యంలో తహసిల్దార్ మహేందర్‌కు వినతి**

**జిఎంపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమ్మనబోయిన యాకయ్య**

**నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి, సైదులు–నవంబర్ 30:**

పెద్ద వంగరం మండలంలోని గొల్ల కురుమల సమస్యలను పరిష్కరించాలని గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొమ్మనబోయిన యాకయ్య డిమాండ్ చేశారు. శనివారం పెద్దవంగర మండల కమిటీ అధ్యక్షులు కేశబోయిన మల్లయ్య ఆధ్వర్యంలో మండల తహసిల్దార్ మహేందర్ కు పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు. వినతి పత్రం తీసుకున్న తహసిల్దార్ మాట్లాడుతూ మీ సమస్యను ప్రభుత్వం దృష్టికి చేరవేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం కొమ్మనబోయిన యాకయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గొల్ల కురుమలను మోసం చేస్తుందని, ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్లో గొల్ల కురుమలకు గత ప్రభుత్వం గొర్రెలను ఇస్తానని గొల్ల కురుమలను మోసం చేసిందని వాటికి బదులుగా రెండు లక్షల రూపాయలతో గొర్రెలకు బదులుగా నగదు బదిలీ చేస్తానని కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిందని వారు ఈ సందర్భంగా గుర్తు చేశారు. హామీ ఇచ్చి కూడా సంవత్సరం గడుస్తున్నప్పటికీ గొల్ల కురుమల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ఎలాంటి ముందుచూపుగా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెలకు నట్టల మందులు, వెటర్నరీ హాస్పటల్లకు సరిగా మందులు సరఫరా చేయడం లేదని దానివల్ల ప్రైవేట్ వైద్యం మీద గొల్ల కురుమలు ఆధార పడాల్సి వస్తుందని.. దానివల్ల వేలాది రూపాయలు నష్టపోతున్నారన్నారు. 50 సంవత్సరాలు నిండిన గొల్ల కురుమలకు ఐదువేల రూపాయల పింఛన్ ఇవ్వాలని, రాష్ట్రంలో ఉన్న అన్ని గొర్రెలకు మేకలకు ప్రభుత్వమే ఉచితంగా ఇన్సూరెన్స్ చేయించాలని వారి సందర్భంగా డిమాండ్ చేశారు. గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువైందని... కుక్కల బెడదతో గొల్ల కురుమలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కుక్కలను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, కుక్కల దాడిలో చనిపోయిన గొర్రె కాపరుల కుటుంబాలకు ప్రభుత్వమే ఆర్థిక సహకారం అందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చి కాంగ్రెస్ ప్రభుత్వం మాట నిలబెట్టుకోవాలని లేనియెడల గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ ప్రభుత్వానికి కూడా పడుతుందని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## ప్రజాపాలనపై కళాయాత్ర ప్రదర్శనలు

**ప్రభుత్వ పథకాలను ఆటపాటల ద్వారా ప్రజలకు వివరిస్తున్న చేపల మడుగు కోటేశ్వరరావు బృందం**

**నేటి ఫోకస్ న్యూస్ బోనకల్లు మాగి ముఖేష్:**

ఖమ్మం జిల్లా కలెక్టర్ యొక్క ఆదేశానుసారం,జిల్లా సమాచార మరియు పౌర సంబంధాల శాఖ వారి యొక్క ఆధ్వర్యంలో "తెలంగాణ సాంస్కృతిక సారధి" చాపల మడుగు కోటేశ్వరరావు బృందం ప్రజా పాలన కళాయాత్ర ఖమ్మం జిల్లా బోనకల్లు మండలంలోని కలకోట, బ్రాహ్మణపల్లి,చొప్పకట్ల పాలెం గ్రామాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను సీఎం శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి యొక్క సంవత్సరం ప్రజాపాలన విజయోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని అమలు చేస్తున్నటువంటి ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీల గురించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు గురించి, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుంచి పది లక్షల వరకు పెంచిన విధానము గురించి, 500కి గ్యాస్ ను అందిస్తున్న విధానమును గురించి మాట ,పాట ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది. కార్యక్రమంలో గ్రామాల సెక్రటరీలు ప్రజలు రైతులు పాల్గొన్నారు.పాల్గొన్న కళాకారులుచాపల మడుగు కోటేశ్వరరావు బృందం మునగాల వెంకటరత్నం, బీరెల్లి రమణ, కొమ్ము రమేష్, మేడ ముత్తయ్య పాల్గొన్నారు.

## 'మహంకాళి బాలమ్మ' కుటుంబాన్ని పరామర్శించిన కల్వకొలను సురేందర్ రాజు, నాగరబోయిన సునీల్ యాదవ్

**తొర్రూర్, (నేటి ఫోకస్ న్యూస్)–నవంబర్ 30:**

మండల%శీ% లోని మాటేడు గ్రామంలో ఇటీవల మరణించిన మహంకాళి బాలమ్మ కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కల్వకొలను సురేందర్ రాజు, సీనియర్ నాయకులు నాగరబోయిన సునీల్ యాదవ్ ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నలమాస మహేష్, బొల్లం రాములు సలహాదారులు లేగల నరసింహారెడ్డి నల్లమాస కొమరయ్య తెలంగాణ ఉద్యమకారుడు మహంకాళి దేవేందర్, గ్రామ పెద్దలు మహంకాళి ఎర్ర వెంకటయ్య, మహంకాళి పెద్ద యాకయ్య, రాములు, ఐలయ్య, అశోక్,



చీకటి మధు శివరాత్రి యాకయ్య, కొప్పుల విజయ్ బుర్ర అశోక్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పండుగ మహాసభకు తరలిన కాంగ్రెస్

**అచ్చంపేట, (నేటి ఫోకస్ న్యూస్ ప్రతినిధి)–ఆర్.భరత్/నవంబర్ 30:**

మహబూబ్నగర్ జిల్లా అమిస్తాపూర్ లో జరిగే రైతు పండుగ మహాసభకు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో వెళ్లడం జరిగినది ఈ సందర్భంగా కాంగ్రెస్ శ్రేణులు ఇందిరమ్మ రాజ్యము వచ్చి సంవత్సరం కాలం పూర్తి చేసుకున్న



సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతులకు అన్ని రకాలుగా అండదండలతో ఉంటుందని అదేవిధంగా ఎడాది కాలంలో రైతులకు రుణమాఫీతో పాటు రైతుబంధు కూడా ఇవ్వడం జరిగిందని అదేవిధంగా రైతులకు వడ్లపై బోనస్ ఇవ్వడం జరిగిందని అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర ఇస్తుందని తెలియజేశారు అచ్చంపేట పట్టణంలోని రెండోవాడు కౌన్సిలర్ సుంకరి నిర్మల బాలరాజు ఆధ్వర్యంలో సాయి నగర్ కాలనీవాసులు కూడా ఈ సభకు వెళ్లడం జరిగింది, అదేవిధంగా పదర మండలంలోని పదర జ్యోతి నాయక తండా గ్రామ ప్రజలు కూడా రైతు పండుగ మహాసభకు తరలి వెళ్లడం జరిగినది.